## బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 11.** తాడేపల్లిగూడెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజవర్గ ఇన్చార్జ్ వడ్డీ రఘురాం నాయుడు ఆధ్వర్యంలో బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయునికి పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జులు పట్టణ నాయకులు కార్యకర్తలు



పాల్గొన్నారు..

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## అడ్డతీగల లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి..



**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రిల్11:** అడ్డతీగల గాంధీ సెంటర్లో రాష్ట్ర ఏపీసీసీ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దంగేటి .సత్తిబాబు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలిత జ్యోతిరావు పులే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజాలని చేసి జయంతి వేడుకలు నిర్వహించరు.దంగేటి. సత్తిబాబు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అవిశ్రాంతంగా కృషిచేసిన మహనీయుడు ,ప్రముఖ సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని అట్టడుగు వర్గాల కు బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా అడ్డతీగల పంచాయితీ సెక్రెటరీ రాంబాబు , రామకృష్ణ , ఎం. భాస్కర్, ఎస్. రమణ బీసీ సంఘ నాయకులు మహేష్ గ ఎంపీపీ స్కూల్ విద్యార్థులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

## తాటి చెట్టు నుంచి జారి పడి వ్యక్తి మృతి

**చింతూరు, పెన్ పవర్, ఏప్రిల్ 11:** పోలవరం జిల్లా చింతూరు మండలంలోని మదుగూరు గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. తాటి చెట్టు ఎక్కిన వ్యక్తి ప్రమాదవశాత్తు జారి పడి మృతి చెందాడు. వివరాల ప్రకారం, మదుగూరు గ్రామానికి చెందిన మోటు జోగయ్య (61) శుక్రవారం రాత్రి తాటి కల్లు తీసేందుకు తాటి చెట్టు ఎక్కాడు. ఈ క్రమంలో అదుపు తప్పి చెట్టు నుంచి కిందపడిపోయాడు. కుటుంబ సభ్యులు గమనించే సరికి ఆయన సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు తెలిసింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు



చేసినట్లు చింతూరు ఎస్ఐ సంతోష్ తెలిపారు. ఈ సంఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి





సీఐ గోపాలకృష్ణ

**చింతూరు, పెన్ పవర్, ఏప్రిల్ 11:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని చింతూరు సీఐ గోపాలకృష్ణ సూచించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ ప్రాణరక్షకంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. శనివారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించిన సీఐ గోపాలకృష్ణ మాట్లాడుతూ, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం నేరమని స్పష్టం చేశారు. హెల్మెట్ ధరిస్తే ప్రమాదాల్లో సుమారు 90 శాతం వరకు ప్రాణనష్టం నివారించవచ్చని తెలిపారు. ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ క్రమంలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన వారిపై, హెల్మెట్ లేకుండా ప్రయాణించిన వారిపై చర్యలు తీసుకుంటూ సుమారు 20 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. వాహనదారుల్లో బాధ్యతా భావం పెంచేందుకు ఈ డ్రైవ్ చేపట్టినట్లు సీఐ తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు పోలీసులను సంప్రదిస్తే లైసెన్స్ పొందేందుకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోష్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**చింతూరు, పెన్ పవర్, ఏప్రిల్ 11:** చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రముఖ సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా శనివారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కె. రత్న మాణిక్యం, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తొలుత పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ 1827లో మహారాష్ట్ర రాష్ట్రంలోని సత్తార్ జిల్లాలో జన్మించిన పూలే అంటరానితనం, కుల వివక్షత నిర్మూలనకు బాలికల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. అలాగే ఆయన సావిత్రిబాయి పూలేను వివాహం చేసుకుని భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. 1872లో అణగారిన వర్గాల అభ్యున్నతికి సత్యశోధక్ సమాజ్ ను స్థాపించిన విషయాన్ని గుర్తుచేశారు. ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వై. పద్మ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం పూలే చేసిన సేవలు అపూర్వమని అన్నారు. మహిళా విద్యకు ఆయన అందించిన ప్రాధాన్యతను ప్రశంసించారు. తెలుగు అధ్యాపకురాలు కె. లక్ష్మీ ప్రసన్న కుమారి మాట్లాడుతూ సమాజంలో అందరికీ సమాన హక్కులు లభించే వరకు నిజమైన స్వాతంత్ర్యం సాధ్యంకాదని పూలే నమ్మకాన్ని వివరించారు. 1848లో పూణేలో దేశంలోనే తొలి బాలికల పాఠశాలను స్థాపించిన విషయాన్ని గుర్తుచేశారు. పూలే మరణానంతరం ఆయన ఆశయాలను ఆయన భార్య సావిత్రిబాయి ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విహార యాత్రలో విషాదం- సోకిలేరులో పడి యువకుడు మృతి



**చింతూరు, పెన్ పవర్ ఏప్రిల్ 11:** చింతూరు మండలంలోని మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మారేడుమిల్లి ఘాట్ రోడ్డులోని సోకిలేరు వ్యూపాయింట్ వద్ద విషాదం చోటుచేసుకుంది. వాగులో స్నానం చేస్తుండగా ఒక యువకుడు మునిగి మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం, ఏలూరు జిల్లా పెదవేగి మండలం రామసింగారం గ్రామానికి చెందిన కంతాటి రమేష్ (28) తన స్నేహితులతో కలిసి శనివారం విహారయాత్రకు మారేడుమిల్లి ఘాట్ రోడ్డుకు వెళ్లాడు. ఈ సందర్భంగా సోకిలేరు వద్ద సరదాగా స్నానాలు చేయడానికి అందరూ వాగులోకి దిగారు. అయితే నీటి లోతు తెలియకపోవడంతో రమేష్ ప్రమాదవశాత్తూ మునిగి ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై చింతూరు సీఐ గోపాలకృష్ణ పర్యవేక్షణలో ఎస్సై అబ్దుల్ నాసిర్ హుస్సేన్ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది.

## రాఘవాపురం శ్రీ కోదండ రామాలయం విగ్రహ ప్రతిష్ట..



**- ఎమ్మెల్యే బత్తుల ప్రత్యేక పూజలు..**

**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రిల్ 11:** కోరుకొండ మండలం రాఘవపురం గ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొని తీర్థప్రసాదాలు అందజేశారు. కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## గుర్తేడు మండల సమస్యల పరిష్కారానికి దశల వారీ చర్యలు



కలెక్టర్ కె. దినేష్ కుమార్



**గుర్తేడు/ గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 11:** నూతనంగా ఏర్పాటైన గుర్తేడు మండలంలోని గ్రామాల సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. శనివారం గుర్తేడు మండలంలోని పాతకోట పంచాయతీ పరిధిలో తంగేడు కోట నుండి సింగన్న కోట వరకు సుమారు 15 కిలోమీటర్ల దూరం మండుటెండలో నడిచి వెళ్లి గ్రామ ప్రజల సమస్యలను ఆయన స్వయంగా తెలుసుకున్నారు.సింగన్న కోట గ్రామ ప్రజలు అంగన్వాడీ కేంద్రం, త్రాగునీరు, రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు 11 గిరిజన కుటుంబాలకు అడవి హక్కుల చట్టం కింద భూమి పట్టాలు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్, త్రాగునీరు, అంగన్వాడీ, రహదారి వంటి మౌలిక సదుపాయాల కల్పనతో పాటు గిరిజన కుటుంబాలకు హక్కుల పట్టాలు ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పాతకోట గ్రామ సచివాలయాన్ని సందర్శించి సిబ్బంది పనితీరు, సేవల వివరాలు, ప్రజలకు అందుతున్న సేవలపై సమీక్షించారు. సచివాలయం ద్వారా ప్రజలకు అన్ని సేవలు సమయానికి అందేలా చూడాలని సూచించారు.తదుపరి గుర్తేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడి సిబ్బంది, వైద్య సేవల స్థితిగతులను తెలుసుకున్నారు. రోగులకు తక్షణ వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వైద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కొత్త మండలంలో దశల వారీగా అన్ని శాఖల కార్యాలయాలు, సిబ్బందిని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లో మలేరియా నివారణ కోసం ప్రజలకు దోమతెరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, ఉద్యానవన శాఖ అధికారి పి.దేవదానం, ఎంపీడీవో బాపన్న దొర, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ దాసరి రత్నాకరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ పి.సరిత తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఢిల్లీ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో భీమవరం ఏ ఎం ఓ ఘన విజయం





**భీమవరం, పెన్ పవర్, ఏప్రిల్ 11**: దేశ రాజధాని ఢిల్లీలోని ఈస్ట్ వినోద్ నగర్ స్పోర్ట్స్ స్టేడియంలో ఏప్రిల్ 9 నుండి 11 వరకు జరిగిన అడ్వెంచర్ నేషనల్ మాస్టర్స్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్‌షిప్–2026లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన క్రీడాకారుడు, భీమవరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో జిల్లా ఉప మలేరియా అధికారిగా విధులు నిర్వహిస్తున్న యాతం నాగబాబు ప్రతిభ కనబరిచి పతకాల వర్షం కురిపించారు. ఈ పోటీల్లో నాగబాబు 800 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం, 1500 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించి మరో బంగారు పతకం గెలుచుకున్నారు. అదేవిధంగా 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించి వెండి పతకం అందుకున్నారు. మొత్తంగా మూడు విభాగాల్లో పాల్గొని రెండు బంగారు, ఒక వెండి పతకం సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. ఈ విజయాల ఫలితంగా 2027 మే నెలలో జపాన్‌లో జరగనున్న ప్రపంచ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు నాగబాబు ఎంపిక కావడం విశేషం. ఇప్పటివరకు నాగబాబు సాధించిన పతకాల సంఖ్య కూడా గణనీయమే. జాతీయ స్థాయిలో 21 బంగారు, 17 వెండి, 25 కాంస్య పతకాలు సాధించి మొత్తం 63 పతకాలు గెలుచుకోగా, అంతర్జాతీయ స్థాయిలో 2 బంగారు పతకాలు సాధించారు. రాష్ట్ర స్థాయిలో మొత్తం 40 పతకాలు సాధించి మొత్తం కెరీర్‌లో 105 పతకాలు గెలుచుకున్నారు. ప్రస్తుతం భీమవరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా మలేరియా విభాగంలో జిల్లా ఉప మలేరియా అధికారిగా సేవలందిస్తున్న నాగబాబు క్రీడలలోనూ, ఉద్యోగంలోనూ సమానంగా రాణించడం ప్రశంసనీయమని సహచరులు అభినందిస్తున్నారు.

## చేబ్రోలు రైల్వే ఫ్లైఓవర్ వంతెన మా నివాసాల పైనుంచి వద్దు



**పెన్ పవర్, ఉంగుటూరు -- ఏప్రిల్ 11**

ఆందోళన వ్యక్తం చేసిన నారాయణపురం బాధితులు

ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తా -- ఎమ్మెల్యే ధర్మరాజు భరోసా

విజయవాడ--విశాఖ రైల్వే మార్గంలో చేబ్రోలు వద్ద నిర్మించనున్న రైల్వే ఫ్లైఓవర్ వంతెన వల్ల తమ భూములు, నివాస గృహాలు, వ్యాపార సముదాయాలు తీవ్రంగా నష్టపోతాయని నారాయణపురం గ్రామానికి చెందిన బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ మేరకు శనివారం ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజును కలిసి తమ గోడును వినిపించారు.

ఫ్లైఓవర్ వంతెన నిర్మాణం వల్ల తమ నివాసాలు, వ్యాపార సముదాయాలకు ఎలాంటి నష్టం లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని బాధితులు తెలిపారు. అయితే జాతీయ రహదారి వెంబడి శ్రీనివాస థియేటర్ నుంచి నారాయణపురం నాయుడుపేట వరకు వందలాది ఇళ్లను తొలగించేందుకు రైల్వే అధికారులు చేస్తున్న ప్రయత్నాల వల్ల తాము తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వాపోయారు.

ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించి ప్రజలకు ఇబ్బంది లేకుండా నిర్ణయం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మరాజు స్పందిస్తూ... రైల్వే ఫ్లైఓవర్ వంతెన నిర్మాణానికి గతంలోనే చేబ్రోలు--కైకరం మధ్య సోమా కంపెనీ సమీపంలో నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదన చేసినట్లు తెలిపారు. ప్రజలకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బాధితులకు భరోసా ఇచ్చారు.

## ప్రజల్లో సంతానోత్పత్తిపై అవగాహన కోసం ఓయాసిస్ ఫెర్టిలిటీ జనని యాత్ర




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 11** :దేశ వ్యాప్తంగా ప్రజల్లో సంతానోత్పత్తిపై అవగాహన కల్పించాలనే లక్ష్యం తో

సంతానోత్పత్తి వైద్య విభాగంలో భారతదేశపు నమ్మకమైన సంస్థ ఓయాసిస్ ఫెర్టిలిటీ జనని యాత్ర చేపట్టిందని ఓయాసిస్ ఫెర్టిలిటీ మెడికల్ డైరెక్టర్, కో–ఫౌండర్ డాక్టర్ దుర్గా జి.రావు

అన్నారు. ఓయాసిస్ ఫెర్టిలిటీ ఆధ్వర్యం లో శనివారం విద్యాసంస్థల విద్యార్థినీలతో సంతానోత్పత్తిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఓయాసిస్ ఫెర్టిలిటీ, గత 5 నెలల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో సహా 8 రాష్ట్రాల్లో అవగాహన పర్యటనను పూర్తి చేసుకుందన్నారు. 'ఓయాసిస్ జనని యాత్ర'ను రాజమండ్రికి చేరుకుంద న్నారు. టైర్ 1, 2, 3 నగరాల్లోని ప్రజలకు సంతానోత్పత్తిపై అవగాహన, వైద్య నిపుణుల మార్గదర్శకత్వం, ప్రాథమిక స్క్రీనింగ్ పరీక్షలను సొంత ప్రాంతాల్లోనే అందుబాటులోకి తీసుకువస్తుందన్నారు. త్వరలో జగ్గంపేట, దేవరపల్లి, రావులపాలెం, తదితర ప్రాంతాలకు చేపడుతుందన్నారు. డాక్టర్ గంగ ప్రియదర్శిని మాట్లాడుతూ, జీవనశైలి మార్పులు, ఆలస్యంగా పెళ్లిళ్లు , సంతానం కోసం ప్రయత్నించడం, శాస్త్రీయ పరిజ్ఞానం లేకపోవడం వల్ల సంతానలేమి సవాళ్లు పెరుగుతు న్నాయన్నారు. జనని యాత్ర బస్సులో ఉచిత సంతానోత్పత్తి సంప్రదింపులు, ఏఎంహెచ్, హిమోగ్లోబిన్ పరీక్షలు, ఉచిత వీర్య కణాల విశ్లేషణ వంటి సేవలను నిర్ధారిస్తోందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లడుతూ, నేటి మారిన సమాజం లో అవసరమైన సంతానోత్పత్తి ఆరోగ్య విద్యను కుటుంబాలకు దగ్గర చేయడంలో, సమాజంలో ఆరోగ్య అవగాహనను బలోపేతం చేయడంలో ఓయాసిస్ ఫెర్టిలిటీ చేస్తున్న కృషిని అభినందించారు.

## రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**పెన్ పవర్, ఉంగుటూరు -- ఏప్రిల్ 11:**నారాయణపురం గ్రామ రైతు సేవా కేంద్రం నూతన భవన ప్రారంభోత్సవం సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన గోనె సంచులు, టార్పలిన్లు, ఇతర పరికరాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు.

అనంతరం నిర్వహించిన బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఇబ్బంది లేకుండా సంచులు, వాహనాలు ఏర్పాటు చేసినట్లే రబీ సీజన్‌లో కూడా సమయానికి సంచులు, వాహనాలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. రైతులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉంగుటూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ సూరత్తుల జ్యోతి అయ్యప్ప, చేబ్రోలు కోపరేటివ్ సొసైటీ చైర్మన్ కడియాల రవిశంకర్, సొసైటీ సీఈవో అయ్యంకి రంగ నగేష్, మాజీ సర్పంచ్ దిడ్ల అలకనంద, నీటి సంఘం అధ్యక్షుడు గోలి ప్రసాద్, సహాయ వ్యవసాయ సంచాలకులు ఉషా రాజ కుమారి, మండల వ్యవసాయాధికారి డా. ప్రవీణ్ కుమార్, తహసిల్దార్ పూర్ణచంద్ర ప్రసాద్, గ్రామ ప్రత్యేక అధికారి కృష్ణ మెహన్, పంచాయతీ సెక్రటరీ విజయ కుమార్, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేసిన మహాత్మా జ్యోతిరావు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 11:**సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం పోరాడి తన జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ అన్నారు. పూలే జయంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆయన జయంతి వేడుకలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేటి యువత మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమానత్వం, విద్య,సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని, ఆయన ఆశయ సాధనకు కట్టుబడి ఉండే ముందుకు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏ .ఆర్.) ఎల్ .చెంచి రెడ్డి , డి.ఎస్.పి (ఏ .ఆర్.) టి.వి.ఆర్.కె కుమార్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొ న్నారు..

## మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు అమోఘం

✷ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



**గంగవరం /రాజవొమ్మంగి, పెన్ పవర్, ఏప్రిల్ 11:** అణగారిన వర్గాల అభ్యున్నతి, స్త్రీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. శనివారం రాజవొమ్మంగి పంచాయతీ కార్యాలయ ఆవరణలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు, ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని పూణేలో జన్మించారని తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా 1848లో బాలికల కోసం పాఠశాలను స్థాపించి విద్యా విప్లవానికి నాంది పలికారన్నారు. ఆ పాఠశాలలో ఆయన భార్య సావిత్రిబాయి పూలే బాలికలకు విద్యాబోధన అందించారని గుర్తుచేశారు. సమాజంలో నెలకొన్న కులవివక్ష, అంటరానితనం వంటి సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంస్కరణవాది పూలే అని కొనియాడారు. వితంతు పునర్వివాహాలను ప్రోత్సహిస్తూ, ఆశ్రమాలను స్థాపించి ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేశారని తెలిపారు. కులవ్యవస్థలోని అణచివేతను వివరిస్తూ "గులాంగిరి" వంటి గ్రంథాలను రచించారని పేర్కొన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా 1888లో 'మహాత్మా' బిరుదు ప్రదానం చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, సొసైటీ అధ్యక్షుడు ముప్పన కేశవ్, మండల ఉపాధ్యక్షుడు జెట్టి మధు, మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, ముప్పన మోహన్, పెదిరెడ్ల సత్యనారాయణ, ప్రసాద్ తదితరులు, అలాగే పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనగణన--2027కు గంగవరం మండలం సిద్ధం



**గంగవరం, పెన్ పవర్ ఏప్రిల్ 11:** దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణన--2027లో భాగంగా గంగవరం మండలంలో మే 1 నుండి 31 వరకు మొదటి దశ జనగణన నిర్వహించనున్నట్లు సెన్సస్ చార్జ్ ఆఫీసర్, తాసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ ప్రక్రియ రెండు దశలలో జరుగనుండగా, మొదటి దశ మే నెలలో, రెండో దశ వచ్చే ఏడాది ఫిబ్రవరి--మార్చి నెలల్లో చేపట్టనున్నారు. మొదటి దశలో ప్రతి ఇంటిని సందర్శించి ఇళ్లకు సంబంధించిన వివరాలు, కుటుంబ సభ్యుల ప్రాథమిక సమాచారం ఎన్యుమరేటర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. రెండో దశలో ప్రతి వ్యక్తి పూర్తి వివరాలను సేకరించనున్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు మండలంలో 45 మంది ఎన్యుమరేటర్లు, 8 మంది సూపర్వైజర్లను నియమించారు. వీరికి ఈ నెల 15 నుండి 17 వరకు, అలాగే 21 నుండి 23 వరకు రెండు విడతలుగా మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇవ్వనున్నారు. మే నెలలో జరిగే జనగణనలో ప్రజలు అందుబాటులో ఉండి, ఎన్యుమరేటర్లకు అవసరమైన సమాచారం అందించి సహకరించాలని సెన్సస్ ఛార్జ్ ఆఫీసర్ మరియు తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావుపూలే జన్మదిన వేడుకలు

✷ టిడిపిపార్టీ మండలఅధ్యక్షులు బి.నరేష్,కుమార్

✷ జనసేనపార్టీ మండలఅధ్యక్షులు ఎం.సాయికృష్ణ

✷ కూటమినాయకులు కార్యకర్తలు,జనసేన సైనికులు



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రిల్.11:** మండలంలోనిరేఖపల్లి,తెలుగుదేశంపార్టీ కార్యాలయంలోశనివారం ఎన్డీఏ,కూటమి నాయకులుఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావుపూలే జన్మదినవేడుకలు నిర్వహిం చడంజరిగింది. ఈసందర్భంగా తెలుగుదేశంపార్టీ మండలఅధ్యక్షులు బొర్రానరేష్,కుమార్,మాట్లాడు తూమహాత్మా జ్యోతిరావుపూలే,ఒకగొప్ప సామాజిక ఉద్యమ స్ఫూర్తి ప్రధాత,మహిళలందరికి విద్యకు మొ దటిఅడుగువేసి,బాలికలకోసం పాఠశాల ప్రారంభించా రు.తన భార్య సావిత్రిబాయిపూలేను స్వయంగా చదివించి,ఉపాధ్యాయరాలుగా తీర్చిదిద్దారని,కొని యాడారు.1873 సంవత్సరం లోసత్యశోధక సమాజ్" ద్వారా కులవ్యతిరేక ఉద్యమం చేసి,బడుగు బలహీన వర్గాలలోస్వాభిమాన భావన పెంపొందించారు.శేత కార్యాచా ఆసు డ్"అనే రచనలో రైతులదోపిడీలపై తీవ్రంగా విమర్శించా రు.సమాన విద్య అవకాశాలు కులవివక్ష నిర్మూలన,మహిళాసాధి కారత,రైతుల గౌరవం,శ్రమజీవులహక్కులు,సమానత్వం,స్వాభి మానం,యువతవిద్యపై దృష్టిపెట్టి ప్రతి కుటుంబం ఉన్నతవిద్య వైపు వెళ్లడం,కుల వివక్షకు వ్యతిరేకంగా నిలబడటం అందరు సమానమనే భావనలో జీవిం చడం,సమాజంలో ఎక్కడైనా అన్యాయం జరిగితే స్పందించడం,మహి ళల విద్య,ఉద్యోగాలకు ప్రోత్సా హం,వారినిగౌరవించే విధా నం,గృహాలు నుంచే మార్పు ప్రారంభం కావాలని,సామాజికసేవలో పాల్గొలని,సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం అవ్వాలని,మహాత్మా జ్యోతిరావుపూల్లే,ఆశయాలు అంటూ కొనియాడారు. అనంతరం జనసేనపార్టీ మండలఅధ్యక్షులు ములకాల సాయికృష్ణ,మాట్లాడుతూ సామాజిక అసమానతలు తొలగించిన,క్రాంతిరేఖ,దీనజనుల జీవితాల్లోవెలుగురేఖ, మహాత్మా,జ్యోతిరావుపూలే,అంటూ కొనియాడారు. ఈకార్యక్రమం లోటిడిపిపార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రామా రావు,టిడిపిపార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాయం రామారావు,బిజెపిపార్టీ అధ్యక్షులు ఎం.రాంబాబు,జనసేన పార్టీ మండల అధ్యక్షులు ము లకాల సాయికృష్ణ,వాణిజ్య విభాగంఅధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్,బొర్రా ఆదినారాయణ,ముత్యాల చంద్రశేఖ ర్,బాగులఅంజన్,రావు,జన సేనపార్టీ ప్రమీల,ముత్యాల మల్లికార్జునరావు,పట్టి సత్యనారాయణ,సూరిబాబు,అ ప్పాజీ,గౌతమ్,రాము,కూటమినాయకులు,జనసేనపార్టీజనసైనికులు,తదితరులు పాల్గొన్నారు.

